# తెలుసుకున్న సత్యం

-కోమలాదేవి

చివరికి నిట్టూర్చి అంది. "ఈ విషయం నువ్వు ఎక్కడా అనకూడదు. అసలు తెలియనట్లే ఉండాలి. అని నాకు ప్రామిస్ చేయి" సవిత ఆశ్చర్యంతో చూచింది. ఆమె చేతిలో చేయివేసి ప్రామిస్ - ఎవరితో అనను రహస్యాన్ని రహస్యంగానే ఉంచుతాను."

"ఐతే విను" అని చెప్పటం ప్రారంభించింది

ముకుందరావుగారికి ఒక్క కొడుకు ఇద్దరు కూతుళ్ళు. పెద్దవాడు ప్రసాద్. రెండవది మణిమాల. పెద్దమ్మాయి రత్నమాల, ఆమెకు పెళ్ళయిపోయింది.

మణిమాలకు పెళ్ళి నిర్ణయమైంది. అతడు ఎం.ఏ చదువుకున్నాడు పదివేల కట్నంతో అంతా నిశ్చయం చేసుకున్నారు. ఒప్పందం ప్రకారం ఐదువేలు తాంబూలాలు పుచ్చుకున్నప్పుడే ఇచ్చారు. మిగిలింది పెళ్ళినాడు ఇవ్వాలని నిర్ణయించుకున్నారు.

వారిది విశాఖపట్నం. దగ్గర బంధువులతో అంతా పదిహేనుమంది వచ్చారు పెళ్ళి పందిరి సందడిగా వుంది. మణిమాల అదృష్టవంతురాలన్నారందరు. వరుడు బుద్ధిమంతుడని తల్లిదండ్రులు ఆనందిస్తే అందగాడని మణిమాల ఆనందించింది. పెళ్ళి జరుగుతుంది. మంగళ సూత్రధారణ జరిగే సమయంలో తక్షణ జీప్‌లోంచి నలుగురు పోలీసులు, ఒక ఇన్స్‌పెక్టర్ దిగారు. వియ్యం

### డెత్ గేమ్‌లొద్దు !

యవ్వన ప్రాయంలో తప్పటడుగులు వేస్తున్నకుర్రాళ్ళవాళ్ళ. ఉడుకు రక్తం ఉప్పొంగి ఉరకలు వేస్తుంది. క్షుద్రవిద్యలు నేర్చుకుందామనుకున్నారు ఓ అరడజను కుర్రాళ్ళ. అంతే రంగంలోకి దూకారు. "బ్లాక్‌మ్యాజిక్" (క్షుద్రవిద్యలు) నేర్చుకోవడం అసలుకే మోసం వచ్చింది. ఆరుగురు కుర్రాళ్ళు క్షుద్రవిద్యలపై ఆసక్తితో తమ ప్రాణాల్నే కోల్పోవల్సివచ్చింది. మధ్యప్రదేశ్ రాయపూర్ కు 200 కిలోమీటర్ల దగ్గరలోని జైరాంనగర్, ఖిహిరా గ్రామాలలోని కుర్రకారు క్షుద్ర విద్యలు అభ్యసించబోయి మృత్యుగుహలోకి జారిపోయారట. ఈ సంఘటన ఈఏడాది మే నెలలో జరిగింది. అతీతశక్తులున్నాయంటూ మృత్యువు కౌగిలిలోకి పరుగులు తీయకూడదని తెల్సుకుని జాతిని 21వ శతాబ్దివైపు నడిపిస్తే మహా భేషుగ్గా ఉంటుంది!

కుర్రోద్దర్నీ పిలిచారు. కట్నం ఇచ్చినందుకు పుచ్చుకున్నందుకు వారిని శిక్షించాలన్నారు. అరెస్టుచేసి తీసుకెళ్ళటాని కుద్యుక్తులయ్యారు. పెద్దలంతా ప్రతిమాలుకున్నారు. వాళ్ళివ్వలేదు. మేం పుచ్చుకోలేదన్నారు. సాక్ష్యం వుందని ఆ ఇన్స్పెక్టర్ ఒప్పుకోలేదు. డబ్బు ఆశ చూపించబోయాడొక మధ్యవర్తి. అలా లంచం ఆశ చూపినందుకు అరెస్టు చేస్తానని బెదిరించేసరికి అంతా మౌనదాల్చారు. చివరికి వధువు తల్లి పెళ్ళి చెడగొట్టవద్దని, పిల్ల మొహం చూచి వదిలెయ్యమని ప్రతిమాలుకుంది. పోలీస్ ఇన్స్పెక్టర్ మణిమాలవైపు చూచాడు అతడు కూడా తండ్రే! వెంటనే అక్కడ కూర్చుని ఉన్న పురోహితుడ్ని హెచ్చరించాడు "కానియ్యవయ్యా. నీపని కానియ్."

పురోహితుడు వెంటనే మంత్రాలు మొదలుపెట్టాడు.

పెళ్ళి అయ్యేదాక వారు కూర్చున్నారు. మణిమాల- వరుడిమీద అక్షింతలు వేశారు ఇద్దరు లేచి పెద్దలకు నమస్కరించి వారి ఆశీస్సులందుకున్న వెంటనే పోలీసులు వియ్యంకుల్ని రమ్మన్నారు

ఈ హటాత్పరిణామానికి ఇద్దరు బెంబేలు పడిపోయారు. పెళ్ళి అయిపోయాక వెళ్ళిపోతారేమో అని అనుకున్నారంతా. కాని వారు పెళ్ళి జరిగే వరకు ఆగి వాళ్ళిద్దర్ని తీసుకుని వెళ్ళిపోయారు.

ఆ పెళ్ళి పందిట్లో క్రోధాగ్ని ప్రజ్వరిల్లింది.

ఎవరో అన్నారు "ఐదువేలు ఎగ్గొట్టటానికి ఇదొక ఎత్తు."

"కాకపోతే మరేమిటి? అంతా కట్నాలు ఇస్తూనే ఉన్నారు. పుచ్చుకుంటూనే ఉన్నారు. ఈ ఒక్క విషయం ఎలా బైటికొచ్చింది?"

మణిమాల అత్తగారంది "మీకై

మీరు చెప్పకపోతే వారికెలా తెలిసింది. మమ్మల్ని పరాభవించటానికే కదా ఈ ఎత్తు వేశారు? పైగా ఆ పోలీసువాళ్ళు ఎదుట తాళి కూడా కట్టించి ఒదిలారు. ఎంత ద్రోహం- ఎంత ఉపాయం."

"లేదండీ ఒదినగారూ నా బిడ్డల సాక్షిగా చెబుతున్నాము వారికి మేమెందుకు చెబుతాము? వారిని కూడా పట్టుకుపోయారు కదండీ. మీకెంత ఆశ్చర్యంగా ఉందో మాకూ అంతే. ఎవరో గిట్టనివాళ్ళు ఇలా చేశారమ్మా" ఆమె దుఃఖానికి అంతులేదు.

"లేవండి ఇంకా ఇక్కడెందుకు?" ఎవరో పెద్దమనిషి లేచి నుంచుని కండువా విదిలించుకున్నాడు.

అంతా లేచి నుంచున్నారు.

"నాయనా ప్రసాద్-ఏదో చెయ్యి" అంటూ మణిమాల తల్లి గోడు గోడున ఏడుస్తోంది.

"మీరు మా మాట నమ్మకుండా వెళ్ళిపోతే ఎలా చెప్పండి? మీరు సావధానంగా ఆలోచించండండి మాకై మేమే పోలీసులను పిలిపిస్తే నష్టం మీకే కదా! పెళ్ళి ఆగిపోయినా మా పిల్లకే నష్టం- పెళ్ళి అయి ఇలా మీరు వెళ్ళిపోయినా మా పిల్లకే నష్టం ఇలా జరిగినంత మాత్రాన మా ఒప్పందాన్ని మేము మీరం ఎలాగో అన్ని మీకందచేస్తాము మా మాట నమ్మండి కావలిస్తే ఇప్పుడే....

అక్కరలేదు లేవయ్యా పరువు పోయాక ఏం చేస్తే అది వస్తుంది, మిమ్మల్ని పోలీసులకు పట్టించి నందుకు అనుభవించండి ఆయన్ని అక్కడ ఏం తిప్పలు పెడుతున్నారో

"మీరు ఆగండి నేను గుంటూరు వెళ్ళి కనుక్కొని వస్తాను."

### సహజత్వం కోసం అర్రులు చాస్తే....

"నట్స్" అనే హాలీవుడ్ చిత్రం నిర్మాణంలో ఉన్న రోజులు: అంటే 1986వ సంవత్సరం పిచ్చోళ్ళు అనే అర్థం వచ్చే ఈ సినిమాలో ప్రముఖ హాలివుడ్ నటి బార్బరా స్ట్రైసాండ్ వేశ్యగా నటిస్తోంది. తనపాత్ర అతి సహజంగా నటించి జనాన్ని మెప్పించాలని ఆమెకో దృఢవిశ్వాసం కలిగింది. ఇంకేముంది- ఆమె వెంటనే వేశ్యగా వస్త్రధారణచేసుకొని, కాళ్ళకు రబ్బరు చెప్పులు వేసుకొని రోడ్డెక్కింది, అచ్చం వేశ్యలాగే రోడ్లంపట వయ్యారంగా నడిచింది. అంతటితో ఆగలేదామె. లాస్ ఏంజిల్స్‌లోని ఒక వ్యభిచార గృహానికి వెళ్ళింది. ఆమె ఎవరో అక్కడున్నవారికి తెలియలేదు. ఆమె ఎందుకు వచ్చిందో తెలియక "కొత్త చ్చిందనుకొని లొట్టలేసుకుంటూ ఆమె వెంట పడ్డారు. ఆమె రెత్తిపోయింది. అక్కడుండా ఒహాశే పరుగులంఘించుకొని ఇల్లు చేరింది. అతి సహజం అనర్థదాయకం అని తెలుసుకుని బుద్ధిగా మామూలుగా నటించిందామె.

## పాలకోసం ఇంజక్షన్లు

పాలు ఇవ్వని పశువులకు హార్మోను ఇంజక్షన్లు ఇవ్వడంద్వారా పాలు ఇచ్చేలా చేయవచ్చని శాస్త్రజ్ఞులు అంటున్నారు. వివిధ రకాలయిన శారీరక లోపాల కారణంగా పాలు ఇవ్వని పశువులకు వరుసక్రమంలో ఇంజక్షన్లు ఇవ్వడంద్వారా ఇది సాధ్యపడుతుందని హార్యానాకు చెందిన డాక్టర్ యు. వి. యస్. రాగా చెబుతున్నారు. హర్యానాలోని కొన్ని గ్రామీణ ప్రాంతాలలో ఈ ప్రయోగం చేసి చూశామనీ హార్మోనుఇంజక్షన్లు ఇవ్వడం మొదలుపెట్టిన రెండు వారాలలోగా పశువులు పాలు ఇవ్వడం ప్రారంభించాయని ఆయన తెలిపారు. ఈ ప్రక్రియవలన దేశంలో పాల ఉత్పత్తి మరింత పెరిగే అవకాశం ఏర్పడుతుందని ఆయన అంటున్నారు.

"వద్దులే నీకెందుకంత శ్రమ" ఆపెద్దమనిషి ముందుకు నడిచాడు. ప్రసాద్ లోపలికి వెళ్ళాడు

మణిమాలతల్లి వియ్యపురాలి దగ్గరకెళ్ళింది. తన మెడలో ఉన్నముప్పేట చంద్రహారంతీసి ఆమెచేతిలో ఉంచింది. ప్రసాద్ లోపలికెళ్ళి కవరు తెచ్చాడు. అదికూడా ఆమెచేతిలో ఉంచాడు.

ఇందులో రెండు వేలున్నాయి. ఈ హారం ఆరుతులాలుంది. ఈ మూడు వేలు తీసుకెళ్ళి వారిద్దరిని విడిపించుకుని వస్తాము మీరు దయతో ఉండండి ప్రసాద్ బ్రతిమాలుకున్నాడు.

"ఎందుకులే బాబు మేము అలా దాటిపోగానే ఇంకో జీవు వచ్చి మమ్మల్ని తీసుకెళ్ళిపోతుంది ఇలాంటి వారని తెలిసిందంటే అసలు పెళ్ళికి వప్పుకునే వారమా? ఖర్మ అంటూ ఆమె విస విసా నడిచి వెళుతోంది.

చివరికి పెళ్ళి కూతుర్ని లేపాడు ఒకరు మీ అత్తగార్ని మవ్వేనా ఇడుక్కోమ్మా వుండమని

మణిమాల మొదట బిడియంతో బిగించుకు పోయినా ఆతరువాత మెల్లగా లేచి ఆమెను సమీపించింది ఏం మాటలాడాలో ఎలా మాటలాడాలో తోచలేదు ఆమె కంఠం పూడిపోయింది ఒక్కమారు కళ్ళెత్తి అత్తగారివైపు అభ్యర్థనగా చూచింది. రెండు చేతులెత్తినమస్కరిస్తూ ఏదో అడగబోయింది కానిపెదిమలు పీడలేదు. హృదయం ఎగసి పడుతోంది. అలా నుంచున్నవధువును చూచి స్త్రీ అయిన అత్తగారి హృదయం కరిగిపోలేదు. సరిగదా మరింతగా కఠినమైంది. "పెళ్ళు— లోపలికెళ్ళు. అలా నుంచుంటే లొంగిపోయేటంత పిరికి వాళ్ళం పౌరుషహీనులంకాదు ఆమె క్రోధంతో ముందుకు సాగిపోయింది.

మణి హృదయం ఆ తిరస్కారానికి భగ్గున మండింది. ఆ మంటలను కంఠంలో కరుడు కట్టిన ఆవేదన ప్రవేశించేందే మోగియుక్కున వెక్కి తిరి

భర్తను సమీపించింది. కాని అతడు ఆమెను చూచి ఆగిపోలేదు. ఆమె కళ్ళలోని అభ్యర్థనను గ్రహించి కూడా గంభీరంగా తల్లి ననుసరించి వెళుతుంటే మరి అదృశ్యాన్ని చూడలేక వెనక్కి తిరిగి లోపలికి వెళ్ళిపోయింది.

వారు భోజనం చేయకుండానే వెళ్ళిపోయారు.

ఇక్కడ కొందరు తప్ప మిగిలినవారు భోజనలయ్యాయని ఎంచి మూటా ముల్లు సర్దుకొని దాటి పోయారు.

ఆ చిన్న ఊళ్ళో ప్రతి ఒక్కరూ ఈ సంఘటనను గూర్చి విడ్డూరంగా చెబుతున్నారు, ఎందరివ్వ లేదు ఎందరు పుచ్చుకోవటం లేదు.

ఆ పోలీసు వాళ్ళ దృష్టిలో వీళ్ళేవడాలా ఐనా ఇతనికి గిట్టని వాళ్ళెవరులేరే....

చివరికి అంతా తేల్చి చెప్పిన మాట ఏమిటంటే అమ్మాయి రాత అలా వుంది అని

అంతకు ముందు వరకు అదృష్టవంతురాలని పొగిడిన ప్రజలు క్షణంలో ఆమెను దురదృష్టవంతురా లన్నారు.

ప్రసాద్‌కు అనుభవం లేకపోవటకచేత వెంటనే తండ్రిని కలుసుకోలేని పోయాడు. రెండవ రోజు తండ్రిం కలుసుకుని మాంగల్య ధారణ అయినిదని వారు వెంటనే వెళ్ళిపోయారం చెప్పాడు. ఆ తండ్రి వేదన వర్ణనాతీత

వాళ్ళిద్దర్నీ నెల రోజులు జైల్లొ ఉంచారు. వెయ్యేసిరూపాయలుజుల్మానా ప్రసాద్ ఇద్దరికి కట్టాడు.

ప్రవీణ్ తండ్రి ప్రసాద్‌ను గాని వియ్యంకుడిని గాని పలుకరించలేదు.

## జపాన్‌లో విచిత్ర పోటీ

ప్రతీ ఏడాదీ డిసెంబర్ నెలలో జపాన్‌లో ఒక విచిత్రమైన పోటీజరుగు తుంటుంది. ఇది అరుపులపోటి ఎవరిశక్తి వారిది, ఎరెంతగట్టిగా అరిస్తే వారి కంతగట్టి ప్రయిజు? అరిచే ఓపికుండాలేగాని ప్రయిజ్ కొట్టేయడం తేలికె? 1986 లో జరిగిన అరుపుల పోటీలలో ఇరవై మూడేళ్ళ యుమికుమే అనే కార్మికయువతి పుమియా యా అహీ అని దిక్కులు పిక్కటిల్లేలా అరిచేసి 50 వేల ఎన్‌ల ఫస్టు ప్రయిజ్ కైవసం చేసేసుకుంది. ఈమె అరచినది ఒపాటగత్తె పేరు ఈ అరుపులో 115 డెసిబిల్స్ శక్తి ఉంది ఈ అరుపుల పోటీలలో పురుషులలో ఇరవైరెండు ఏళ్ళ కార్మికుడు విజయం సాధించారు "బాకా" అని బాకాఎత్తినట్లు భీకరంగా అరచేసి ఇతను పురుషుల టైటిల్‌ని సంపాయించేసుకన్నాడు. బాకా అనే పదానికి జపాన్‌లో ఇడియట్ అని అర్థం ఈ ఏడాది జరగనున్న పోటీలో అరిచి గెలిచెదెవరోమరి.

వేఎంత డుకున్నా అతడు ఏ మాట అనలేదు,

ప్రసాద్ యౌవ్వనరక్తం పొంగింది అసహ్యం వేసింది. పౌరుషంతలెత్తింది తండ్రి రెక్క పుచ్చుకుని నడిపించుకుంటూ వెళ్ళిపోయాడు.

ఇల్లు జేరిన భర్తను చూచి బోరున ఏడుస్తున్న తల్లిని చూచి ప్రసాదే ఓదార్చాడు" అమ్మా- నాన్నకు కావలసింది విశ్రాంతి-నువ్వు కాస్త ఊరుకో"

మణి ఆత్రంగా నవ్వుతూ ఎదురొచ్చింది, "నాన్నా నువ్వేం బెంగ పెట్టుకోవద్దు. నేను ఇంటర్ చదువుతాను. ఆ తర్వాత డిగ్రీ తెచ్చుకుని పనిచేస్తాను. నువ్వుగాని అమ్మగాని నా విషయం అస్తమానం దిగులుపడుతూ నా జీవితాన్ని దుర్భరం చేయవద్దు".

కూతురు చాల ఎదిగిపోయింది! వస్తున్న కన్నీటిని ఆపుకుంటూ ఆమె తలమీద ఆప్యాయంగా చేయివేశాడు.

ఆ రాత్రి ఆ దరు కూర్చుని ఆలోచించారు.

వారికి గట్టి నమ్మకం - వాన మే పోలీస్ రిపోర్టు ఇచ్చాను అని ఆ నమ్మకాన్ని వమ్ము చేయగలిగితే అంతా చక్కబడుతుంది.

"ఓవరు వెళ్ళిరానా?"

"వద్దు. ఇప్పుడే జైలు విడిచి వెళ్ళిన వాడి తలంపులు తాజాగా బాధాకరంగా వుంటాయి. కొద్దికాలం గడిచిపోని వివ్వండి ఆ తన్ తండ్రి మారవు బంధువు సలహా ఇచ్చాడు,

## హెచ్చరిక!!

ఈ ప్రశాంత
వాతావరణం
నిద్రపోయిన
అగ్నితరంగం
తలవొంచిపోతున్న
జనసమ్మర్దం!
ఎప్పుడో
ఉరుమురుముతుంది
మళ్ళీ
మేల్కొంటుంది
తలయెత్తి
తీక్షణంగా చూస్తుంది!
అప్పుడు-
ఊళ్ళు మునిగిపోతాయ్!
అధికారహంకారాలు
మండిపోతాయ్!
సింహాసనాలు
కదిలిపోతాయ్!!

-మల్లాది కామేశ్వరరావు

"ఔను. పదిహేను రోజులు పోనిచ్చి ఉత్తరం రాద్దాము. ఆ తర్వాత ఎవరయినా వెళదాం."

"వాళ్ళు ఆ డబ్బు తీసుకోలేదు. సరి కదా జుల్మానా ఎట్సెట్రా అంతా కలిపి మూడువేలు అదనంగా ఖర్చయింది."

"ఈ లెక్క పత్రాలు చూసినా అదంతా ఓ నాటకం అనుకుంటారు. అటు డబ్బూ పోయింది- ఇటు జైలు శిక్ష పడింది, ఇటు మణి బ్రతుకు కూడా

....తల్లి మరి మాట్లాడలేకపోయింది.

"మనం మరీ పట్టుపట్లుకూడా ఉండకూడదు. వెళ్ళి వస్తుండాలి. అవమానాలు భరించాలి." తండ్రి అన్నాడు.

"మన ప్రమేయం లేకుండానే ఈ దుస్సంఘటన జరిగిందని వారిని నమ్మించాలి. అదే ముఖ్యోద్దేశం మనది. ఈలోగా మణి చదువుకుంటుంది." ప్రసాద్ అన్నాడు.

అంతా నిశ్శబ్దంగా కూర్చున్నారు. ఎవరి ఆలోచనల్లో వారు మునిగిపోయారు.

ప్రసాద్ ఎంతో బాధపడుతున్నాడు. చట్టవిరుద్ధమని వారు పట్టుకుపోయి శిక్షించారు. కాని ఏ చట్టం భార్యను భర్త దగ్గరికి చేరుస్తుంది? ఏ చట్టం భర్త భార్యను తీసుకువెళ్ళి తన ధర్మాన్ని నిర్వర్తింపజేసేలా చేస్తుంది. మూడుముళ్ళు వేసినంత మాత్రాన తమ విద్యుక్త ధర్మాన్ని నెరవేర్చినట్లు ఫీలయితే ఆ తప్పెవరిది. పెళ్ళిచేయించి అక్కడినించి దాటిపోయిన పోలీసులు- న్యాయపాలకులు ఆ తరువాతి కథ ఎలా నడిచిందో చూడలేదు. ఎందుకు? ఎలా నడిచి

## వస్త్రంపై వార్తాపత్రిక

ప్రతీరోజూ ఉదయాన్నే మనం నిద్రలేచే సరికి మన ఇంటి ముంగిట పడిఉన్న దినపత్రికను చదివిగానీ మరే పనీ చెయ్యంమనం! ఆకాయితాలపై నల్లటి అక్షరాల వెంట మన కళ్ళు చక చకా పరుగులు తీస్తాయి!

ప్రపంచంలో ఏ దేశంలో ఏ మూల ఏ విశేషం జరిగినా ఆవిశేషం ఆమర్నాటి ఉదయం మన ఇంట్లో ఉంటుంది. కాగితాలపై తాజా వార్తలు ముద్రిస్తూ పాఠకుల్ని అలరించే ఫ్రెంచి దినపత్రిక "లిబరేషన్" ఉన్నట్టుండి ఓ రోజున హఠాత్తుగా వస్త్రంపై ముద్రితమై పాఠకుల ముంగిటకు వచ్చింది. ఈ వస్త్రంపై ఉన్న ఈ పత్రిక మొత్తం 16 పేజీలుంది వార్తలన్నిలటినీ మేలిరకం వస్త్రంపై ముద్రించారు. ఈ అపురూప వార్తా పత్రిక మామూలు ధరకంటే మూడింతలు ఎక్కువ ధరకు అమ్ముడుపోయింది. ఈ పత్రికను కొనుగోలు చేసేందుకు జనం ఎగబడిపోయారంటే నమ్మి తీరాల్సిందే! న్యూస్ ప్రింట్ పై ముద్రితమయ్యే మామూలు రోజులలో ఈ పత్రిక ధర 15 ఫ్రాంకులు. వస్త్రంపై ముద్రితమైన ఈ వార్తా పత్రికను చదువుకున్న తర్వాత కొందరు పాఠకులు దానిని లోదుస్తులుగా కుట్టించుకున్నారు. ఈ సంఘటన 1986లో జరిగింది.

అంతర్యాంతరాలలో! ....
జీవితం
బ్రతుకుబాట
అది ఒక పోరాటం
ప్రపంచం
ఊపిరి కోన
అది పోరాటానికి గుండె
ఆకలి
అనాది ప్రేత!
అక్కడ
ప్రపంచగోళంనే ప్రులుచీలి
చీకటిచారలలో కనిపించేవి
సిందూరం దృశ్యాలు!
శ్మశానం
సిద్ధాంతాల పుట్ట!
ఇక్కడ
సమాధుల పునాదులు పెకి
లిస్తే
ప్రళయకాల నృత్యాలు!

— గ్రంధే జగన్ మోహన్

వుంటుందో వారికి తెలుసును. ఆ మాత్రం గ్రహించలేదా! తప్పు ఎక్కడుంది?

ఒక్కొక్కళ్ళు లేచివెళ్ళిపోతున్నారు

అక్కడ ప్రసాద్–మణి మిగిలారు.

"అన్నాయ్ నువ్వు బాధపడకు. నా చదువుకు దోహదం ఇవ్వు."

"అలాగే మణి. నీ విషయం ఏదో సెటిలయ్యేవరకు నాకు శాంతి వుండదు. నేను అందాకా వివాహం కూడా చేసుకోను."

"అలా ఎందుకన్నయ్యా. పెళ్లి చేసుకుంటే మాత్రం ఏం...."

"ఏం లేదు ఒదిన అంటూ మరొక వ్యక్తివచ్చి నీకు అవంత మనస్తాపం కలిగించినా నేను భరించలేను, నేను పెద్దవాడిని కాను. ఓ ఐదు సంవత్సరాలు అగినా పరవాలేదు."

ఆ సంవత్సరం కాలేజీలు తెరిచాక మణిని చీరాల కాలేజీలో చేర్పించాడు. అక్కడ పినతండ్రి ఇంటినించి వెళుతూండేలా ఏర్పాట్లు చేశాడు,

ఈ రెండేళ్ళలో ప్రసాద్ ఒకమారు –తండ్రి మూడుసార్లు వారింటికెళ్ళారు. వారనే మాటిపోటి మాటల్ని భరించి అవమానంతో తిరిగి వచ్చేవారు మూడ మారు వెళ్ళినప్పుడే వారు ఐదువేల రూపాయలు తిరిగి ఇచ్చేశారు.

ఒద్దని ఎంత బ్రతిమాలినా వినలేదు.

ఇలా తిరిగి ఇచ్చివేయటంతో దాని అర్థం గ్రహించి హతాశుడై తిరిగి వచ్చాడు.

మణిమాలలో పట్టుదల హెచ్చింది. చక్కగా చదువుకొని మంచి మార్కులతో పాసయింది.

ఆ తరువాత ఏలూరులో బి.ఎ చదవటానికి ఏర్పాట్లయ్యాయి. పెదతండ్రి వరుస అయ్యే వీరయ్యగారింట్లో ఉంచి చదివించాలని నిర్ణయించారు.

రెండున్నర సంవత్సరాల తరువాత మణిమాల– ఆవేళ భర్తను క్లాస్‌లో చూచింది.

o o o

"ప్రవీణ్ సార్.... నీ భర్త! సవిత ఆశ్చర్యంతో అంది.

"ఔను" నిట్టూర్చింది మణి. "ఆయన ఇక్కడ ఉద్యోగంలో చేరారని అన్నయ్యకు తెలిసింది. అందుకనే నన్ను ఇక్కడికి పంపాడు, ఆ విషయం ఆ రోజు మీటింగ్ అవుతున్నప్పుడు తెలిసింది."

"ఓ!" "ఆ సభకు అధ్యక్షత వహించటం! ఎంత హాస్యాస్పదం! మీ అన్నయ్య ఒక్క దులుపు దులిపి ఒదల వలసింది...."

"ఔను. అలాచేసి ఉన్న ఒక్క ఛాన్స్ పోగొట్టుకునేవాళ్ళం."

"ఏమిటది!" ఆశ్చర్యంతో అంది.

"ఇంకా కక్షకట్టి పూర్తిగా సంబంధం వదిలేసుకునేవాడు, ఈ విధంగా అవకాశం ఉన్నా. అతడి పరువు దక్కించినందుకు ఓ విధమైన గౌరవం అన్నయ్య మీద ఏర్పడి ఉంటుంది. మాకై మేము ఆ పోలీస్ రిపోర్టు ఇవ్వలేదని అతడు తెలుసుకోవాలి అంటే అంత నీచులం కామని తెలుసుకోవాలి. మా హృదయ ఔన్నత్యం అతడు గ్రహించాలి. నేను అతణ్ని పట్టించుకోనట్లు వ్యవహరించే దాన్ని. ఏనాడు కూడా ఎదురు తిరగలేదు. కనీసం తిరస్కార భావాన్నికూడా ప్రదర్శించలేదు. గంభీరంగా మౌనంగా వుండిపోయాను. అతనికి అస్వస్థతగా వుందని తెలిసి తెర ఇవతల నించి సహాయం చేశాను. అది అతడికి తెలియదు. మా అరుణ్ చాలా తెలివిగల

### తివాచీ కోసం
### హెరాయిన్ అమ్మకం

భార్య కోరిక తీర్చడం కోసం అవినీతికి పాల్పడ్డాడో డెబ్భై అయిదేళ్ళ పోలీస్ ఆఫీసర్! తివాచీ కొనాలంటూ భార్యామణి గారడిగిన చిన్న కోరికను తీర్చడానికి ఆ పోలీస్ అధికారి హెరాయిన్ అమ్ముతూ దొరికిపోయాడు.

భార్యామణి కోరిన తివాచీ ఖరీదు 9670 అమెరికన్ డాలర్లు. ఆ పోలీస్ ఆఫీసర్ పేరు విన్సెంజో అలెసీ. మిలన్ నగరం శివార్లలో నివసిస్తున్న అలెసీ-ఎందుకు చేశావయ్యా ఈ పాడు పని అనికోర్టులో జడ్జిగారు నిలదీస్తే- భార్య ముద్దుగా అడిగితే కాదనలేం కదా! అంటూ వాదించేశాడు.

వాడు తనే పెద్దరికం వహించి ఆ సమయంలో ఆదుకుంటున్నట్లు నటించాడు. ఒకనాడు నా మాటపైని పెదనాన్నగారు అతణ్ని చూచివచ్చి సరవాలేదని చెప్పారు. నా బాధ్యత నేను నెరవేర్చాను. ఇంత జబ్బుపడినా లెక్క చేయలేదు చూడు— అని అనుకోకుండా ఉండటానికి నీ చేత అడిగించాను."

సవిత మౌనంగా అంతా విన్నది. కొన్నిక్షణాలు తదేకంగా స్నేహితురాలి వైపు చూచింది. ఆమె చేతిని ఆప్యా

## రోగ నిర్ధారణలో • కంప్యూటర్

కంప్యూటర్ సహాయంతో రోగిని పరీక్షించి, వ్యాధిని నిర్ణయించవచ్చు కంప్యూటర్‌తో నిర్మించిన ఒక పరికరంతో ఏ నర్సు అయినా అయిదు నిముషాలలో రోగిని కూలంకషంగా పరిశీలించి, ఏ డాక్టరును సంప్రదించాలో సూచిస్తుంది. ఈ కంప్యూటర్‌కు కనెక్టు చేసిన ఒక సూది వంటి పరికరంతో రోగి చెవిలో తాకితే చాలు వీడియో తెర మీద రంగులు కన్పిస్తాయి. రంగును బట్టి రోగ నిర్ధారణ జరుగుతుంది. ఈ కంప్యూటర్ వల్ల సాధారణ యంత్ర పరికరాలకు అంతుచిక్కని వ్యాధులుకూడా గుర్తింపు సాధ్యమౌతుంది.

యంగా అందుకుంది. "నిన్ను చూస్తుంటే నాకెంతో గర్వంగా వుంది" అంది ఆరాధనతో.

"ఎందుకు?"

"ఏడ్చి-మొత్తుకుని- మీ పాదాలచెంత చోటివ్వండి- అని అడగనందుకు. నీ వ్యక్తిత్వానికి నా జోహార్లు" అంటూ స్నేహితురాల్ని కౌగలించుకుంది.

"కానీ మానవుడికి ఒకరిచేత ప్రతిమాలించుకోవటం అంటే చాలా ఇష్టం. తను ఒక స్థానంపైనున్నట్లు ఇతరులు గ్రహిస్తే ఇంకా సంతోషం. ఆమానవుడు భర్త అవబడే వాడయితే అహం మరికొంచెం ఎక్కువగానే ఉంటుంది. భార్య తన్ను తాను తగ్గించుకొని వెళ్తే అంత ఇష్టపడతాడేమో! అదినాకు రాదు. ఆ రోజు ఒక్క మాటయినా అనకుండా తల్లి కొంగుపుచ్చుకొని వెళుతున్న అతణ్ణిచూచి ఆశ్చర్యపోయాను. ఓవిధమయిన విరక్తి నన్నావరించింది. నా అహం దెబ్బతిన్నది. నేను ఎలా ప్రవర్తిస్తే అతనికి సంతోషంగా ఉంటుంది? నామీద దయచూపండి-నన్ను స్వీకరించండి అంటూ అనుక్షణం అతని పాదాల చెంత ప్రాధేయపడాలా? అలా చేయలేను. పో-పో నువ్వు స్వీకరిస్తేనేం? స్వీకరించకపోతేనేం? అని నిర్లక్ష్యంగా ఉండాలా? అలా వుండలేను అందుకే ఇలా మధ్యస్తంగా ఉండిపోయాను."

మణిమాల మాసిపోయిన పచ్చ త్రాడును మెళ్ళోనించితీసి దానిచివర నున్న గుండ్రని తాయెత్తులను చూపించి జిడ్డుగానున్న ఆతాయెత్తులు పుస్తెల్లాలేవూ. "వీటిచుట్టూ గుడ్డచుట్టి ఈ రూపానికి తెచ్చాను" మళ్ళీ లోపల వేసుకుంది.

"నీకు పెళ్ళయినట్లు- అవి పుస్తెలని ఇంతవరకు తెలీదు"

"తెలియకూడదనే. తెలిస్తే అంతా ఎన్నోప్రశ్నలు వేస్తారు. నా చదువు అయిపోయి ఉద్యోగంలో చేరిన తరువాత వీటిని బైటికి తీయాలనుకున్నాను...."

మణిమాల స్నేహితురాలు చేయి అందుకుని గట్టిగా పట్టుకుని అంది. "ఇదంతా నీమనసులో పెట్టుకో. నే కోరేది అంతే"

మె కంఠం బరువుగా వుంది.

వనిత ఆమె చేతిలోవున్న చేతిని గట్టిగా వత్తుకుంది.

"నేనేమైన చేయగలిగితే బావుండును" అంది.

"ఔను మౌనంగా వుండటమే నీవు చేయగల్గింది" అంది మణి.

★ ★ ★

గదిలో సన్నటి నీలంపుకాంతి పరచుకుంది. కిటికీలోంచి ఆకాశం- మెరుస్తున్న తారకలు కనిపిస్తున్నాయి. పిల్లగాలికి కిటికీ తెరలు సుతారంగా అల్లలాడుతున్నాయి. ఎవరివో మాటలు మధ్యమధ్యన నవ్వులు వినబడుతున్నాయి.

మంచంమీద పడుకొని తదేకంగా నక్షత్రాలకేసిచూస్తున్న ప్రవీణ్ కు అశ్రుభరిత నేత్రాలు రెండు పదేపదే మనోనేత్రాలకు కనిపిస్తున్నాయి. మణిమాల మణిమాల అని రెండు మూడుసార్లు ఉచ్చరించాడు.

ఇంతలో తలుపు చప్పుడయ్యింది. "నేనండి అరుణ్ ని" అన్న మాటలు విని లేచి తలుపుతీసి లైట్ వేశాడు.

"నమస్కారం సార్. ఒంట్లో కులాసాగా ఉందికదా? అలసటగా ఉందా?"

"లేదు బాగానే ఉంది."

"హోటల్ భోజనం కదా- కాస్త జాగ్రత్తగా ఉండండి" అని పండ్లనంచి ప్రక్కన పెట్టాడు.

"అరుణ్ ఇన్నాళ్ళుగా పళ్ళు తెస్తున్నావు. డబ్బుతీసుకోవు. ఈరోజు తప్పకతీసుకోవాలి."

**కాన్సర్ కు మందు**

కాన్సర్ రావడానికి కారణమయ్యే రసాయనాలను విరిచే శక్తి స్ట్రాబెరీస్ తదితర పళ్ళలో ఉందని అమెరికన్ శాస్త్రజ్ఞులు అంటున్నారు. ఈ పళ్ళు కాన్సర్ కు మందు కాకపోయినా మందులాంటి వందేనని వారంటున్నారు పోతే సైక్లిక్ అరోమాటిక్ హైడ్రోకార్బన్స్, సిగరెట్ పొగలో కనిపించే నైట్రోసామిన్స్ ఆహారధాన్యాలపైన బూజులో కనిపించే ఎఫ్లాటాక్సిన్స్ కాన్సర్ వ్యాధి కలిగిస్తాయనీ, ఈ వ్యాధి లక్షణాలను ఈ పళ్ళు అరికడతాయని అమెరికాకు చెందిన గారీస్టోనర్ అనే శాస్త్రవేత్త చెప్పారు.

"మీరునాకు పరాయివారు కాదు. నేను తీసుకోను అదంతే."

"నీదగ్గర అంత డబ్బున్నదా?"

"ఉంది. అందుకే కొనగలుగుతున్నాను."

అరుణ్ మరి మాట్లాడలేదు. ఏమయినా కావాలా? అనిఅడిగి నమస్కరించి వెళ్ళిపోయాడు. ఏవిధంగా అతడికి డబ్బివ్వాలా- అని ఆలోచించాడు. వారం రోజులు గడిచిపోయాయి. ఒకరోజు చాలా జాగ్రత్తగా మణి ఏఇంటికి వెళతుందో గమనించాడు. మరుసటిరోజు సాయంత్రం కాస్తదూరనుంచి గమనిం

**మరో నక్షత్ర మండలం!**

మనకు కనిపించే నక్షత్ర మండలానికి పైన ఒక యనభై వేల మైళ్ళదూరంలో మరో నక్షత్ర మండలం ఉందని అమెరికాకు చెందిన ఒక శాస్త్రజ్ఞుడు విలియం ఏయిడ్ హాల్‌క్కి కనుగొన్నారు.

ఈ నక్షత్ర మండలాన్ని ద్వి నక్షత్ర మండలంగా భావిస్తున్నారు.

ఈ మండలంలో ఒక న్యూట్రాన్ నక్షత్రం చుట్టూ ఒక తెల్లని చుక్క- న్యూట్రాన్ నక్షత్రం చుట్టూ అతివేగంగా 11.5 నిముషాల కొకసారి తిరుగుతుంటుందని ఆ శాస్త్రవేత తెలిపారు. మామూలుగా అయితే- భూమి చుట్టూ చంద్రుడు పరిభ్రమించడానికి నెలరోజులు పడుతుంది.

చాడు సందేహంలేదు. అది మణి వుంటున్న ఇల్లే. అరుణ్ బైటికి రావడంతో కిళ్ళీ దుకాణానికి వెనకవతలగా వెళ్ళిపోయాడు.

ఈ మారు కాస్త ఇంటికి సమీపంగా వెళ్ళాడు. ఆ బైటికొస్తున్న వ్యక్తిని చూచి ఆశ్చర్యంతో నుంచుండిపోయాడు. ఆ బైటికొచ్చిన వ్యక్తి వీరయ్య!

ప్రవీణ్ వెంటనే ఇంటికెళ్ళిపోయాడు. అతన్ని సముద్ర కెరటాలలా ఆలోచనలు తరుముకువస్తున్నాయి.

వీరయ్య ఇంటిలో మణి ఉంటుందా? ఆనాడు అతడువచ్చి తనదగ్గర "చాలసేపు కూర్చుని వెళ్ళాడు. అతనికి రాకకు మణికి ఎంత సంబంధం ఉంది? అరుణ్ డబ్బు తీసుకోవటంలేదు- ఎవరిస్తున్నారు? మణి ఇస్తోందా?

అతడిక ఆగలేకపోయాడు. రిక్షాలో మణి ఇంటికి వెళ్ళాడు. తలుపు తట్టి నుంచున్నాడు.

మణి పెద్దమ్మ తలుపు తీసింది.

"మణిమాల ఉన్నారా? ఆమెకోసం వచ్చాను. వాళ్ళ లెక్చరర్‌ని. పుస్తకం కోసం వచ్చానండి."

"వచ్చి కూర్చో బాబూ. ఇప్పుడే అలా వెళ్ళారు. వస్తుండాలి."

ఆమె కుర్చీని కిటికీదగ్గరకులాగింది కాస్తదూరంలో గడప దగ్గర చతికిల బడింది.

వాళ్ళన్నయ్యొచ్చాడు. బజారుకెళ్ళారు. అటునించి అతడు స్టేషనుకెళ్ళిపోతాడు మణి వాళ్ళ పెదతండ్రి వచ్చేస్తారు అర్జంటు పనేం లేదుకదా?

"లేదండి, కాసేపుకూర్చుంటాను మరీ ఆలస్యమైతే వెళ్ళిపోతాను"

ఆమె- ఏఊరు-ఎంతమంది తోబుట్టువులు ఇత్యాది ప్రశ్నలు వేసింది. ఆ తరువాత కాఫీ తెస్తాను- అని లోపలికెళ్ళింది.

టేబిల్‌మీద వున్న ఆంధ్రపత్రిక దినపత్రిక అందుకొని చూస్తున్నాడు. బైట రిక్షా ఆగింది.

వీరయ్య గారు రెండు సంచీలు పట్టుకొని లోపలి కొచ్చారు. ప్రవీణ్‌నుచూచి ఆశ్చర్యపోయాడు. తమాయించుకుని

"ఏం బాబూ— కులాసా ?" అంటూ పలుకరించాడు

"ప్రవీణ్ నమస్కరించాడు. కిటికీ రెబ్బ తెరిచి లోపల కొచ్చిన మణి ప్రవీణ్ను చూచి చకితమైంది. తర్వాత "నమస్కారం సార్" అని ఒక సంచి తీసుకుని లోపలి కెళ్ళిపోయింది.

ఆమె కాఫీ తెచ్చి అందిస్తూ అంది "మణి— మేష్టారికి ఏదో పుస్తకం కావాలట చూడమ్మా"

మణిగుమ్మంలో నుంచుని "ఏంపుస్తకం కావాలండీ" అంది నెమ్మదిగా

"ప్రోజ్" అని కాఫీ చప్పరిస్తూండగా వీరయ్య గారు నిశ్శబ్ద వాతావరణాన్ని భంగపర్చటానికి ఏక ధాటిగా మాటలాడటం ప్రారంభించారు

ప్రవీణ్ ఆ—వూ— అంటూ త్రాగటం పూర్తి చేశాడు

ఇంతలో బైట సైకిలాగిన చప్పుడయింది. గంట వాయించటం అయింది. అరుణ్ కేకేశాడు "మణక్కయ్యా సంచి ఇవ్వు మేష్టారింటి కెళుతున్నా"

వీరయ్య బయటికెళ్ళి ఏదో మెల్లగా చెప్పారు. అరుణ్ మరి లోపలికి రాకుండానే వెళ్ళిపోయాడు.

ఆ సమయంలో మణి పుస్తకం తెచ్చి బల్లమీద పెట్టింది.

ఆమె ముఖంలోకి ఆశగా చూచాడు. అతడి కళ్ళు పరీక్షగా ఆమె కళ్ళలోకి చూచాయి. కాని మణి ఆ వ్యక్తి చూడలేదు. పుస్తకాన్ని బల్లమీద పెట్టి అంది "కాలేజీలో ఇవ్వకండి మా అరుణ్ను పంపిస్తాము పంపండి" అని లోపలి కెళ్ళిపోయింది.

ఆ పుస్తకాన్ని అందుకుని పేజీలు తిరగేశాడు. వీరయ్య వెంటనే లోపలికి రాలేదు. మణి ఎంత గుండె నిబ్బరం కలది. ఎంతటి ధీరత. ఎంత ఓర్పుతో సహిస్తోంది. ఎంత పౌరుషంతో చదువుకుంటూ తన దుస్థితికి కుమిలిపోతూ ఇంట్లో పడి ఉండక ధైర్యంగా తనభావి జీవితానికొక అర్థం కల్పించుకుని మసగ్గలుతోంది. ఆనాడు తన పరువు కాపాడారు.

నన్ను బ్రతిమాలి తన్ను తాను తగ్గించుకొని హీనపర్చుకోలేదు. నేనంటే లెక్కలేనట్లు నిర్దాక్షిణ్యంగా ఉండి నిర్లక్ష్యంతో

**ఆఁ... ఇదన్నమాట రహస్యం!**

మనిషి ఆధ్యాత్మిక చింతన, జీవితాన్ని అదుపుచేసేది మార్గదర్శకంగా ఉండేదీ ఉదరమేనని కారోలిన్స్కా సంస్థకు చెందిన విజ్ఞానశాస్త్ర పరిశోధకులు చెప్పారు. ఆత్మ రహస్యాన్ని మానవశక్తిని వారు ఛేదించామని చెప్తున్నారు. పొట్టలో ఉత్పత్తి అయ్యే 30 వరకూ హార్మోన్లు మెదడునీ, నరాలనీ ప్రభావితం చేస్తాయని వారు అన్నారు. పొట్టకూ నరాలకూ మధ్య సాగే అంతః చర్యలవల్లే మనిషికి తృప్తి, శారీరక పెరుగుదల సంభవిస్తాయని వారంటున్నారు.

## ప్రాణం తీసిన పందెం

పందెం ఒక్కొక్కసారి ప్రాణాంతకంగా పరిణమిస్తుందన్న పెద్దల మాట తిర్పూరులో అక్షరాల నిజమైంది. ఒక్క నీటిచుక్క కూడా కలపకుండా ఫుల్ బాటిల్ బ్రాందీని ఏకబిగిన తాగేయడానికి 150 రూపాయలతో పందెం ఖాయమైంది. పందానికి కట్టుబడి ఆ వ్యక్తి ఏకబిగిన బాటిల్ ఎత్తి గడగడా తాగేసి, మత్తులో పడిపోయాడు. అతని పేరు తిర్పూరు మార్కెట్లో మోతకూలి పనిచేసే దేవప్ప. స్పృహ తప్పిపోయిన దేవప్పని ఆస్పత్రికి తరలించగా అక్కడే అతను మృతి చెందాడు.

---

పుండలేదు.... అనడు ఆ పోలీసులు రావడం వీరి ప్రమేయం లేకుండానే జరిగి వుండదా.... ఈ మెచ్చని ఉద్యోగం చేసుకోవాలేగాని ఎవరయినా పెళ్ళాడటానికి ముందుకువస్తారా? తనకు అప్పుడే నాలుగైదు సంబంధాలు చూశారు. తనే వద్దని గట్టిగా చెప్పాడు. తనకు పిల్లనివ్వటానికెవరికీ అభ్యంతరం లేదుకాని మణిని చేసుకోవటానికెవరయినా ముందుకొస్తారా? ఆమె జీవితం ఇలా మోడువారిపోవలసిందేనా; ఆమె ఒక్కసారి తనతో మాట్లాడితే చాలు-వెంటనే ఇంటికి తీసుకెళ్ళగలడు. అని అనగా మరొకమారు చూశాడు అక్కడ మణికేసి.

లేచాడు. ఆతడు లేచేటం చూసి వీరయ్య లోపలికొచ్చాడు. వెళ్ళొస్తానండి అన్నాడు.

మంచిది బాబూ అని రిక్షామాట్లాడి డబ్బులిచ్చి పళ్ళసంచీ రిక్షాలో ఉంచుతూ అన్నాడు. అరుణ్ రాడట. సినిమాకెళ్ళాడు ఏమీ అనుకోకండి

"మీరు చాలా శ్రమ తీసుకుంటున్నారు."

వీరయ్య నవ్వాడు. దీన్ని శ్రమ అంటారా?

రిక్షా కదిలిపోయింది.

ఆమె వచ్చి "అయ్యో - పుస్తకం, ఇక్కడేవుంది" అంది ఆశ్చర్యంతో

వీరయ్య పేలవంగా నవ్వాడు. ఔనే ఇక్కడే వుంది అతగాడు దానికోసం వస్తే కదా!

మరెందుకొచ్చినట్లు

మణికోసం. భార్యను ఓమారు చూసి పరీక్షించి పోదామని వచ్చాడు.

ఆమెకు అంతా అర్థమయింది ఐతే. అతడు మణి మొగుడన్నమాట అంది సాలోచనగా

"అవును"

తీసుకెళతానంటాడేమో.

నాలుగురోజులుంచుకుని పంపటానికేమో వాళ్ళ అమ్మను నాన్నను పిలిపించి తీసుకెళ్ళమందాం.

అవును అలాగే చెయ్యాలి. ఈ కాలంవాళ్ళను నమ్మిందెవరు,

ఆ రాత్రి ప్రవీణ్‌కు సరిగా నిద్రపట్టలేదు.

ఒకరాత్రప్పుడులేచి రెండుఉత్తరాలు రాశాడు.

ఒకటితల్లిదండ్రులకు ఒకటి అత్తమామగాకు కవర్లలో పెట్టి అంటించి అడ్రెస్సురాశాడు. ఆతరువాత తేలిక పడ్డహృదయంతో పడుకున్నాడు- వెంటనే నిద్రపట్టింది- తెల్లవారి మెలకువ రాగానే ఆనాడుచేయవలసిన పనులు జ్ఞాపకం వచ్చాయి- అన్నీముగించి కాఫీతాగి ఎనిమిదిగంటలకంతా తయారయి ఉత్తరాలు చేతిలోపెట్టుకుని రిక్షాలో వీరయ్య గారింటికెళ్ళాడు.

అతడిరాక వీరయ్యకు ఆశ్చర్యాన్ని కలిగించలేదు- సాదరంగా ఆహ్వానించి కూర్చోబెట్టాడు-

ఈమాటు ప్రవీణ్ తటపటాయిస్తూ మాటలు నాన్చలేదు. వెంటనేఅన్నాడు- "మీకభ్యంతరం లేకపోతే ఒకమాటు మణిమాలతో మాట్లాడి పోదామని వచ్చాను"

"నాకేం అభ్యంతరం లేదు బాబూ వస్తాను" అనిలోపలికెళ్ళాడు, ఎవరు వచ్చారు అప్పటికే లోపలున్న వారికి తెలిసింది. పెదతల్లిఅంది" వెళ్ళు తల్లీ- ఏదో! జాగ్రత్త తలనిమిరి పంపింది-

వీరయ్య వీధితలుపువేసి లోపలికెళ్ళిపోయాడు. మణిమెల్లగావచ్చి గదిలో గోడవారగావేసిన స్టూలుమీదకూర్చుంది ఎందుకో- ఆవేళ అతడికి నమస్కరించ మనసు పుట్టలేదు. వారి మధ్యదూరం బాగా తగ్గినట్లుంది, చేతులుకట్టుకుని గోడ కానుకుంది.

**అంబరవీధిలో**

**వెలుగుల వలయం**

ప్రతిరోజూ రాత్రిపూట ఆకాశంలో ప్రపంచమంతటాకనిపించేవిధంగాఒక వెలుగులవలయాన్ని రోదసిలోప్రవేశ పెట్టాలనిఫ్రాన్స్ఆలోచిస్తోంది ఈఫిల్ టవర్ శతవార్షికోత్సవాలసందర్భంగా 1989లో భూమికి 800 మైళ్ళ ఎత్తున పదిహేనుమైళ్ళ వ్యాసాకృతిలో ఈ వలయం ప్రదక్షిణలు చేస్తుంది. ఈ వలయం చంద్రబింబంకన్నా కొంచెం పెద్దదిగానే కన్పిస్తుంది. ప్రతి తొంభై నిమిషాలకు ఒకసారి భూమిని చుట్టి వచ్చే ఈ వలయం ప్రతి ప్రదక్షిణం లోనూ పదేసి నిమిషాల వంతున మనకు కన్పిస్తుంది. రెండేళ్ళపాటు ఈవలయం ఆకాశంలో పరిభ్రమించ గలదని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు.

కళ్ళెత్తిసూటిగా "చెప్పండి"అంది-

"మణీ-నన్ను క్షమించు నాతోరావటానీకేమయినాఅభ్యంతరమా?'

ఆమె అతడినోటి ఇంత త్వరగా ఇటువంటి ఆహ్వానమొస్తుందనుకోలేదు. మౌనందాల్చి ఆలోచిస్తోంది. తాత్కాలికముగా రమ్మని అడగటమా? పెద్దలకు తెలిసా ఆమెమౌనం- అతడిలో ఆందోళన హెచ్చింది-

### 1986 లో రూపాయి విలువ 16.8 పైసలే

1983లో రూపాయి విలువ అఖిల భారత స్థాయిలో 16.8 పైసలు ఉంది. పది లక్షలకు మించి జనాభా వున్న నగరాల్లో రూపాయి విలువ మరీ తక్కువగా ఉంది. జైపూరులో అనిటికంటే తక్కువగా 14.33 పైసలు ఉండగా- హైదరాబాద్‌లో రూపాయి విలువ 15.36 పైసలకు పడిపోయింది.

"నీ అనుమానాలు నాకు తెలుసు. నీ నోట నీ జవాబు వినాలని వచ్చాను-" ఆమె కళ్ళలోకి సూటిగా చూచి అన్నాడు.

"మన తలిదండ్రులకు రాయండి- ముఖ్యంగా మీ తలిదండ్రులకు తెలిపి వారినించి జవాబు వచ్చిన తరువాత మీతో రావటానికి నాకేం అభ్యంతరం లేదు"

"కాని- అమ్మనాన్న బహుశః అంగీకరించరు. అలాంటి సందర్భంలో రావా?" ఆత్రంగా అడిగాడు.

"వస్తాను, వారికి తెలియటం ముఖ్యం వారి అయిష్టతను భరించగల ధైర్యం మీకుంటే చాలు"

అతడి ముఖం ఆనందంతో వికశించింది. అతడి కళ్ళలో మారుతున్న భావాల్ని చూచి సిగ్గుతో తలవంచుకుంది-

ప్రవీన్ లేచి దగ్గరగా వచ్చాడు" మాటా. ఇవిగో ఉత్తరాలు, రాత్రి రాశాను- ఇప్పుడే పోస్టు చేస్తాను. మామగారి అడ్రెస్ సరిగా రాశానా?" కవర్ చూపించాడు.

మణి చూచి తలాడించింది.

ఆ కవర్ను ఎడమచేతిలోకి తీసుకుని- కుడిచేత్తో ఆమె చుబుకాన్ని పట్టిసుకు మారంగా ఆమె ముఖాన్ని పైకెత్తాడు.

"నన్ను క్షమించివస్తేనా—?" ఆప్యాయత ఉట్టిపడుతుండగా ఆవేశంతో ప్రశ్నించాడు.

జవాబుగా ఆమె కళ్ళను సన్నటి నీటి పొర కప్పేసింది.

"నాన్న అమాయకులు"

"ఔను. తెలుసుకున్నాను"

ఆమె పెదిమలపై హాసరేఖ మెరిసింది,

"వెళ్ళొస్తాను. ఇంటికోసం తిరగాలి తయారుగా ఉండు"

"మరి నా చదువు?"

"నీ ఇష్టం, చదువుతానంటే నాకభ్యంతరం లేదు. ఎందుకంటే నన్ను కాలేజిలో కూడా చూస్తుండవచ్చుగా!"

ఆ మాటలకు సిగ్గుతో ఆమె ముఖం అరవిందమే అయింది.

"వస్తాను"

"భోంచేసి వెళ్ళండి"

"ఉహూ.... చాలపనులున్నాయి-" అని వెళ్ళిపోయాడు,

"ఏమిటో ఇన్నేళ్ళు ఆగినవాడివి ... కాస్త భోంచేసి వెళ్ళడంతో ఆలస్యమవుతుందట .." అని ముసిముసిగా నవ్వుతున్న పెద్దమ్మ ఎదలో ముఖం దాచుకుంది మణిమాల.

అయిపోయింది